క్లుప్తంగా

నేడు విద్యుత్‌కు అంతరాయం

హసన్‌పర్తి: చింతగట్టు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని సత్యసాయికాలనీ, చర్చి, బ్యాంక్ కాలనీ, యాదవనగర్, అలకనంద కాలనీ, కాకతీయ కాలనీల్లో బుధవారం ఉదయం 10గంటల నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ ప్రదీప్ తెలిపారు. అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

బాక్సింగ్‌లో గోల్డ్ మెడల్



హసన్‌పర్తి: హైదరాబాద్‌లోని షేక్‌పేటలో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాక్సింగ్ పోటీల్లో హసన్‌పర్తికి చెందిన శీలం తనుశ్రీ గోల్డ్ మెడల్ సాధించింది. హసన్‌పర్తి మండల కేంద్రంలో మంగళవారం జరిగిన ఓ కార్యక్రమంలో క్రీడాకారిణిని స్థానిక ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు, తదితరులు అభినందించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శివకుమార్, డీఎఫ్ఓ నాగమణి, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పృథ్వీరాజ్, కార్యదర్శి పెద్దమ్మ శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు పెద్దమ్మ నర్సింహరాములు, పిట్టల కుమారస్వామి పాల్గొన్నారు.

ఔట్‌సోర్సింగ్ జేఏసీ ఎన్నిక



వరంగల్ అర్బన్: గ్రేటర్ వరంగల్ ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు జేఏసీ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. అనంతరం పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని గౌరవ అధ్యక్షుడిగా ఎన్నుకోని ఆయనను కార్యవర్గ సభ్యులు కలిసి పలు సమస్యలను విన్నవించారు. చీఫ్ అడ్వైజర్‌గా లక్ష్మారెడ్డి, అధ్యక్షుడిగా కొత్తకొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా వక్కల రాణాసాగర్, వర్కింగ్ అధ్యక్షులుగా సుద్దాల కుమార్, నేరెళ్ల కుమార్, పిండి రవి, రంగు యుగేందర్, సాంపెల్లి సురేందర్, కోశాధికారులుగా ఎర్ర రాము, వరలక్ష్మి, డి.రాజు, అవినాష్, కార్యదర్శులుగా తిలక్, ఇంద్రసేన, ప్రదీప్, యూజిన్, రమేష్, అయిలయ్య, అరుణ్‌ను ఎన్నుకున్నారు.

తప్పిపోయిన బాలుడి అప్పగింత

ఖిలా వరంగల్: వరంగల్ మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్‌పరిధి సాయిటీ కాలనీలో మూడేళ్ల బాలుడు ఎండీ.హారహాన్.. అమ్మమ్మతో కలిసి బయటకు వెళ్లి తప్పిపోయాడు. బాలుడి తండ్రి జమీల్ ఫిర్యాదు మేరకు పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. పోలీసులు మూడు బృందాలుగా విడిపోయి బాలుడి ఆచూకీ కనిపెట్టి జమీల్‌కు బాలుడిని ఎస్సై రవీందర్ అప్పగించారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో శిక్ష



కాజీపేట: మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టణంలో పట్టుబడిన నలుగురు వ్యక్తులకు రెండు రోజుల పాటు సామాజిక సేవ చేయాలని కోర్టు మంగళవారం ఆదేశించింది. ట్రాఫిక్ సీఐ నాగబాబు కథనం ప్రకారం లకావత్ చంప్లా, భూక్య కొమురవెల్లి, నాయిని నరేష్, మర్రి చలపతి డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో ఇటీవల పట్టుబడ్డారు. వారిని కోర్టులో హాజరుపర్చగా సామాజిక సేవ చేయాలని న్యాయమూర్తి తీర్పునిచ్చారు. కోర్టు తీర్పుకనుగుణంగా నిందితులను మున్సిపల్ అధికారులకు అప్పగించినట్లు సీఐ వివరించారు.

స్థానిక సంస్థల్లో పాగా వేయాలి



హసన్‌పర్తి: స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేయాలని దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ పిలుపునిచ్చారు. 66వ డివిజన్ హసన్‌పర్తిలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ దేశంలోనే అధిక సభ్యత్వాలు కలిగి ఉన్న ఏకైక పార్టీ బీజేపీ అని అన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాంచంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు పిట్టల కుమారస్వామి, డివిజన్ అధ్యక్షుడు తిరుపతి, దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి హరిశంకర్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ చకిలం రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.

సీఐగా బాధ్యతల స్వీకరణ

ఖిలా వరంగల్: వరంగల్ మిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా వెంకటరత్నం మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకాలం ఇక్కడ పనిచేసిన మల్లయ్య బదిలీ అయ్యారు. ఈమేరకు నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఇన్‌స్పెక్టర్ వెంకటరత్నంను ఎస్సైలు, సిబ్బంది కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

నూతన ఉపాధ్యాయుల హర్షాతిరేకాలు





ఐడెంటిటీ కార్డుల కోసం హనుమకొండ డీఈఓ కార్యాలయం వద్ద నూతన ఉపాధ్యాయులు

- డీఈఓ కార్యాలయానికి తరలివచ్చిన అభ్యర్థులు

విద్యారణ్యపురి: హనుమకొండ జిల్లాలోని పలు పాఠశాలలకు నూతన ఉపాధ్యాయులు రాబోతున్నారు. ఉపాధ్యాయులుగా ఎంపికైనట్లుగా జిల్లా విద్యాశాఖ కార్యాలయం నుంచి మంగళవారం సమాచారం అందడంతో ఎంపికైన అభ్యర్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈనెల 9న హైదరాబాద్ సీఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా ఎంపికైన అభ్యర్థులు నియామక పత్రాలు అందుకోనున్నారు. ఈక్రమంలో డీఈఓ కార్యాలయంలో మూడు పాస్‌ఫొటోలను అందజేశారు. విద్యాశాఖ డైరెక్టర్ నుంచి వచ్చిన ఫైనల్ జాబితాను అప్రూవల్ కోసం కలెక్టర్ ప్రావీణ్యకు జిల్లా విద్యాశాఖాధికారి డి.వాసంతి అందజేశారు.

ఎస్‌ఏ మ్యాథ్స్‌కు ఓకే చెప్పా..



మాది హనుమకొండ, నేను బీఏ డీఈడీ, బీఈడీ పూర్తిచేశాను. బీఏ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో చదివా. టీచర్ కావాలనే పట్టుదలతో చదివి స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్‌లో 74.8మార్కులతో రెండో ర్యాంకు సాధించా. ఎస్‌జీటీగా కూడా ఎంపికయ్యా. ఎస్‌ఏ మ్యాథ్స్ పోస్టుకు ఆప్షన్ ఇచ్చాను. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తా.

- వై.రాకేశ్‌వర్మ

ఉద్యోగం రావడం ఆనందంగా ఉంది



మాది హనుమకొండ, ఎమ్మెస్సీ బీఈడీ పూర్తిచేశాను. 2017లో టీఆర్‌టీలో ఎంపిక కాలేదు. ఇంటివద్దే ఉంటూ ఆత్మవిశ్వాసంతో డీఎస్సీకి ప్రిపేర్ అయ్యా. ఎస్‌ఏ బయాలజికల్ సైన్స్‌కు ఎంపికయ్యా. టీచర్‌గా ఎంపికైనందుకు ఎంతో ఆనందంగా ఉంది.

- కే.రాధిక, ఎస్‌ఏ, బయలాజికల్ సైన్స్

ఎస్‌జీటీ పోస్టుకు ఎంపికయ్యా

మాది హనుమకొండ, బీఏ, డీఈడీ, బీఈడీ పూర్తిచేశా. డీఎస్సీలో ఎస్‌జీటీ టీచర్‌గా ఎంపికయ్యా. తొలి ప్రయత్నంలోనే ఉద్యోగం రావటం సంతోషంగా ఉంది. టీచర్ కావాలనే పట్టుదలతో కష్టపడి చదివా. పాఠశాల స్థాయి విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దడంతో కృషి చేస్తా.

- అపర్ణ, ఎస్‌జీటీ

హనుమకొండ డీఎస్సీ అభ్యర్థుల తుది జాబితా

విద్యారణ్యపురి: హనుమకొండ జిల్లాలో వివిధ కేటగిరిల్లో ఎస్‌జీటీ, స్కూల్ అసిస్టెంట్, తదితర టీచర్ పోస్టుల్లో 187మందికి 169 మంది అభ్యర్థులను ఉన్నతాధికారులు ఎంపిక చేశారు. కాగా, రాష్ట్రంలోని ఉపాధ్యాయ అభ్యర్థులకు ఈనెల 9న హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో సీఎం రేవంత్‌రెడ్డి నియామక పత్రాలు అందజేయనున్నారు.

సబ్జెక్టుల వారీగా పోస్టుల భర్తీ ఇలా..

పోస్టు	ప్రభుత్వం	స్థానిక సంస్థలు	మొత్తం	మిగులు
ఎస్‌ఏ తెలుగు	02	03	05	00
ఎస్‌ఏ హిందీ	02	02	04	00
ఎస్‌ఏ ఇంగ్లిష్	01	04	05	00
ఎస్‌ఏ మ్యాథ్స్	01	13	14	00
ఎస్‌ఏ ఫిజికల్ సైన్స్	00	03	03	00
ఎస్‌ఏ బయో సైన్స్	02	17	19	00
ఎస్‌ఏ బయో సైన్స్ (ఉర్దూ మీడియం)	01	00	01	00
ఎస్‌ఏ సోషల్	03	18	21	00
ఎస్‌ఏ పీడీ	00	01	01	00
ఎస్‌జీటీ	11	60	71	01
ఎస్‌జీటీ (ఉర్దూ)	03	01	04	05
ఎల్‌పీ తెలుగు	02	00	02	00
ఎల్‌పీ హిందీ	01	02	03	00
పీఈటీ	03	04	07	00
ఎస్‌ఏ స్పెషల్ ఎడ్యుకేషన్	01	03	04	00
ఎస్‌జీటీ స్పెషల్ ఎడ్యుకేషన్	02	03	05	12
మొత్తం	35	134	169	18

డీఎస్సీ అభ్యర్థుల ఆందోళన

- ఐడీ కార్డుల జారీలో గందరగోళం



కాళోజీ సెంటర్: దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించని చందంగా తయారైంది డీఎస్సీ అభ్యర్థుల పరిస్థితి. డీఈఓ ఏకపక్ష నిర్ణయాలతో గందరగోళ పరిస్థితులు ఏర్పడి అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఐడీ కార్డుల కోసం వరంగల్ డీఈఓ కార్యాలయంలో మంగళవారం అర్ధరాత్రి వరకు పడిగాపులు కాశారు. వివిధ ప్రాంతాల నుంచి చంటిపిల్లలతో కొంతమంది మహిళలు, మరికొంత మంది తల్లిదండ్రులతో డీఈఓ కార్యాలయానికి చేరుకున్నారు. డీఈఓ జ్ఞానేశ్వర్ వైఖరితో విసుగు చెందిన వారు ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న కలెక్టర్ సత్యశారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి డీఈఓ కార్యాలయానికి చేరుకుని అభ్యర్థులతో మాట్లాడారు. డీఈఓపై ఆగ్రహం వ్యక్తం చేసి అభ్యర్థుల ఆందోళనను విరమింపజేశారు. డీఈఓకు అనుభవం లేకపోవడం, ఉద్యోగుల చెప్పినా వినకపోవడం, తాను చెప్పిందే చేయాలి అని దురుసుగా ప్రవర్తించడంతో ఐడీ కార్డుల జారీలో గందరగోళం నెలకొందని అభ్యర్థులు ఆరోపిస్తున్నారు.

కార్మికులకు దుస్తుల పంపిణీ

ఖిలా వరంగల్: వరంగల్ 34వ డివిజన్ శివనగర్‌లో బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం వద్ద కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులు, సిబ్బందికి మంగళవారం దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ కుమారస్వామి, జవాన్ కుమారస్వామి, బీఆర్‌ఎస్ నాయకులు ఇందిర, బజ్జూరి అంజయ్య, అభినాష్, శ్యాంసుందర్, భాస్కర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

దుస్సకుంట శుభ్రం.. బతుకమ్మ విగ్రహం ఏర్పాటు



దుస్సకుంట వద్ద ఏర్పాటు చేసిన బతుకమ్మ విగ్రహం

కాశిబుగ్గ: ఎట్టకేలకు గ్రేటర్ వరంగల్ 19వ డివిజన్ కాశిబుగ్గ కోటి లింగాల రోడ్డు పక్కన ఉన్న దుస్సకుంట (బతుకమ్మ చెరువు) శుభ్రమైంది. కబ్జా నుంచి దుస్సకుంటను కాపాడాలంటూ మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు దృష్టికి స్థానికులు ఇటీవల తీసుకెళ్లారు. దాంతో కొండా మురళి స్పందించి దుస్సకుంటను సందర్శించి దాన్ని సర్వే చేసి కబ్జాకు గురైనట్లు తెలితే ఆ భూమిని స్వాధీనం చేసుకోవాలని, అలాగే చెరువులోని వ్యర్థాలు, గుర్రపు డెక్కను తొలగించి బతుకమ్మ విగ్రహం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. గత కొన్ని రోజులుగా యుద్ధప్రాతికన అధికారులు పనులు చేపట్టి చెరువును శుభ్రం చేసి మెట్లు నిర్మించారు. అలాగే బతుకమ్మ విగ్రహం ఏర్పాటు చేశారు. దాంతో కాలనీవాసులు, మహిళలు హర్షం వ్యక్తం చేశారు. కబ్జాకు గురైన ప్రాంతాన్ని తిరిగి స్వాధీనం చేసుకుని కుంట చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి దుస్సకుంటను కాపాడాలని వారు కోరుతున్నారు.

రావణ వధ ఏర్పాటు పనులు ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్న రాజుయాదవ్

మడికొండ: 46వ డివిజన్ మడికొండలోని మెట్టు రామలింగేశ్వర స్వామి ఆలయం పక్కన అయోధ్యపురం రోడ్డులోని రామలీల మైదానంలో రావణ వధ ఏర్పాట్లను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ తొట్ల రాజుయాదవ్ మాట్లాడుతూ 15 ఏళ్లుగా రావణవధ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో రావణవధ కమిటీ అధ్యక్షుడు కొప్పుల నవీన్‌యాదవ్, మెట్టుగుట్ట చైర్మన్ పైడిపాల రఘుచందర్, బిల్లా రవీందర్, కుర్ల మోహన్, బైరి కొంరయ్య, లింగమూర్తి గౌడ్, గుర్రం అమర్‌నాథ్, దువ్వ విజయ్, దువ్వ శ్రీకాంత్, చిన్న కుమార్, నీలం వేణుయాదవ్, పల్లపు అర్జున్, సంపత్‌రెడ్డి, అర్జున్, వస్కుల శ్రీనివాస్, నాగరాజు, కడమంచి సాయిలు, గడసు రాజు, భాస్కర్, రఘు, కంచనపల్లి శ్రీను, శివ, రమేష్, గడ్డం కుమార్, వినయ్, అప్పి, కార్తీక్, అశోక్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

ఉర్సు రంగలీల మైదానంలో ఏర్పాట్లు



ఎంపీ కడియం కావ్యను సన్మానిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

ఖిలా వరంగల్: సద్దులు బతుకమ్మ, దసరా ఉత్సవాలకు శరవేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయని ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నాగపూరి సంజయ్‌బాబు అన్నారు. ఈమేరకు హైదరాబాద్‌లో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజ్ రవిచంద్ర, ఎంపీ కడియం కావ్యను మంగళవారం వేర్వేరుగా దసరా ఉత్సవ కమిటీ సభ్యులు కలిసి ఉత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. ఉత్సవ కమిటీ ప్రతినిధులు మేడిది మధుసూదన్, కోశాధికారి మండ వెంకన్న, శివమూర్తి, ట్రస్ట్ చైర్మన్ వంగరి కోటేశ్వర్, ఉపాధ్యక్షుడు గోనె రాంప్రసాద్, రంజిత్‌గౌడ్, సందీప్, వెంకటేశ్వర్లు, వాసు, అఖిల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ వేడుకలు



ఆర్టీసీ హనుమకొండ బస్‌స్టేషన్‌లో బతుకమ్మ సంబురాల్లో ఆర్టీసీ ఆర్‌ఎం విజయభాను, ఉద్యోగులు



కాజీపేట ఎఫ్‌సీఐలో మహిళా ఉద్యోగులు



కేయూలో రిజిస్ట్రార్ మల్లారెడ్డి, ఉద్యోగులు



వరంగల్ స్టేషన్ రోడ్డులో..



హనుమకొండ ఎన్జీఓస్ కాలనీ రోడ్డులో..

నగర వ్యాప్తంగా బతుకమ్మ వేడుకలను మహిళలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి, వాటిని ఒకచోట పెట్టి, వాటి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ పాటలు పాడుతూ సందడి చేశారు.

- సాక్షి నెట్‌వర్క్

ఎస్సీ వర్గీకరణ చేయకుండా ఉద్యోగాల భర్తీ వద్దు

కాజీపేట: ఎస్సీ వర్గీకరణ చేయకుండా ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నించడం సమంజసం కాదని మహాజన సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర కమిటీ బాధ్యుడు కుమ్మరి రాజయ్య మాదిగ విమర్శించారు. కాజీపేట మండలం సోమిడి గ్రామంలో మంగళవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 9న అంబేడ్కర్ విగ్రహం నుంచి కలెక్టరేట్ వరకు జరగనున్న ర్యాలీని మాదిగలు విజయవంతం చేయాలని కోరారు. తిప్పారపు మల్లేశం, మంద స్వరాజ్, కుమ్మరి శ్రీనివాస్, ఇనుగాల రాజు పాల్గొన్నారు.

రైల్వే సీనియర్ డీఎంఈకి సన్మానం

కాజీపేట రూరల్: కాజీపేట డీజిల్ లోకోషెడ్ సీనియర్ డీఎంఈ వెంకటకుమార్‌ను రిటైర్డ్ రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం సన్మానించారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా డీజిల్‌కాలనీలోని అన్ని రోడ్లను శుభ్రం చేయించడంతో పాటు, వాకర్స్ ట్రాక్, మైదానాన్ని శుభ్రం చేయించినందుకు సీనియర్ డీఎంఈని అభినందించారు. కార్యక్రమంలో రైల్వే పెన్షనర్స్ నాయకులు మల్లయ్య, మేఘరాజు, వెంకటేశ్వర్లు, కృష్ణ, మధు, సదానందం, విజయ్, రైల్వే నాయకులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌కు సన్మానం

ఖిలా వరంగల్: వరంగల్ ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు నాగబండి శ్రీనివాస్ గుప్తాను బీజేపీ నాయకుడు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు మంగళవారం సన్మానించారు. కార్యక్రమంలో కర్నె రవీందర్, అర్జున్, మోహనాచారి, బక్కి రంజిత్, వాసుదేవ్, రాజు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలకు సహకరించాలి

కాశిబుగ్గ: శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్‌ను కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి సభ్యులు మంగళవారం కలిశారు. కాశిబుగ్గ చిన్నవడ్డేపల్లి చెరువు ప్రాంతంలో జరగనున్న రావణవధ, సద్దుల బతుకమ్మ, దసరా వేడుకలకు సహకరించాలని కోరారు. అనంతరం బండా ప్రకాశ్‌ను సన్మానించి వేడుకలకు రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్రకుమార్, సమితి అధ్యక్షుడు దూపం సంపత్, మాజీ కార్పొరేటర్లు బయ్యా స్వామి, ఓని భాస్కర్, సముద్రాల పరమేశ్వర్, రామ యాదగిరి, సిలువేరు థామస్, రాచర్ల శ్రీనివాస్, మార్త ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా దేవీ శరన్నవరాత్రోత్సవాలు



పద్మాక్షి కాలనీలోని కాత్యాయని అలంకరణలో పద్మాక్షిదేవి



శివనగర్‌లోని సీతారామచంద్ర స్వామి దేవాలయంలో..



వివేకానందకాలనీలో కుంకుమ పూజ చేస్తున్న మహిళలు



మడికొండలో అమ్మవారి విగ్రహం వద్ద పూజలు చేస్తున్న భక్తులు

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి



భట్టుపల్లిలో మాట్లాడుతున్న ఇన్‌స్పెక్టర్ కిషన్

మడికొండ: గంజాయి, గుట్కా, మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని మడికొండ స్టేషన్ హౌస్ ఆఫీసర్ కిషన్ సూచించారు. మంగళవారం రాత్రి మడికొండ పోలీసుస్టేషన్ పరిధిలోని భట్టుపల్లి, కొత్తపల్లి గ్రామాల్లో మాదక ద్రవ్యాల వినియోగంతో కలిగే దుష్పరిణామాలపై పోలీసు కళాజాత ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుపై దృష్టి సారించి ఉన్నత స్థానానికి చేరుకోవాలని చెప్పారు. సైబర్ మోసగాళ్ల వలలో పడి ఆర్థికంగా నష్టపోవద్దని అన్నారు. కార్యక్రమంలో ఎస్సై రాజబాబు, హెడ్‌కానిస్టేబుళ్లు జయరాజ్, రాంచందర్, కళాబృందం ఇన్‌చార్జ్ ఎస్సై నాగమణి, విలియం, వెంకటేశ్వర్లు, రత్నయ్య, శ్రీనివాస్, నారాయణ, విక్రమ్, రాజు, చిరంజీవి, నాయకులు రాజారపు స్వామి, పూజరి భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

వితంతువులు ధైర్యంగా ఉండాలి



మాట్లాడుతున్న లూర్దూ మర్రెడ్డి

- వితంతువులకు రూ.12 లక్షల విలువైన సామగ్రి పంపిణీ

కాజీపేట రూరల్: యువ వితంతువులు ధైర్యంగా ఉండాలని జనవికాస ప్రెసిడెంట్ లూర్దూ మర్రెడ్డి అన్నారు. కాజీపేట బాలవికాస ట్రైనింగ్ సెంటర్‌లో యవ్వన వితంతువులు, వారి పిల్లలకు జనవికాస సంస్థ మంగళవారం చేయూతనందించింది. ఈ సందర్భంగా మర్రెడ్డి మాట్లాడుతూ జనవికాస తరఫున వేలాది మంది పేద వితంతువులకు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. మహిళా అభివృద్ధి పథకం ప్రోగ్రాం మేనేజర్ లత మాట్లాడుతూ ఏ కష్టం వచ్చిన వితంతువులు మనోధైర్యంతో ఉండాలని సూచించారు. ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. అనంతరం రూ.12 లక్షల విలువగల సామగ్రి, బ్యాగులు, పుస్తకాలు, నిత్యావసర సరుకులను వితంతువులు, వారి పిల్లలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మహిళాభివృద్ధి ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జ్యోతి ఆరోగ్యం, సిద్దిపేట, జనగామ, కరీంనగర్, వరంగల్, హనుమకొండ, నాగర్‌కర్నూల్, మహబూబాబాద్ జిల్లాల నుంచి 130 మంది యువ వితంతువులు, 249 మంది వారి పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

'ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు'



సీపీ అంబర్ కిశోర్‌ఝాకు ఫిర్యాదు చేస్తున్న ముస్లిం మత పెద్దలు

కాజీపేట రూరల్: ముస్లిం మత ప్రవక్త మొహ్మద్‌ను ఓ వ్యక్తి ఉద్దేశపూర్వకంగా అనుచిత వ్యాఖ్యలు చేశారని, అది సరికాదని, సదరు వ్యక్తిపై చర్య తీసుకోవాలని ముస్లిం మత పెద్దలు కోరారు. ఈమేరకు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝాను కాజీపేట దర్గా పీఠాధిపతి, తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్, మిల్లత్ రాష్ట్రా కమిటీ అధ్యక్షుడు ఖుస్రుపాషా, ముస్లిం మతపెద్దలు మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతవారం ఉత్తరప్రదేశ్ ఘజియాబాద్ జిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో నర్సింగ్ ఆనంద్ అనే వ్యక్తి తన ప్రసంగంలో ముస్లిం మత ప్రవక్త మొహ్మద్‌పై చేసిన వ్యాఖ్యలను ముక్తకంఠంతో ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో అబుబక్కర్, ఇస్మాయిల్, అజిత్‌బేగ్, అబ్దుల్ ఖాదర్, ముదస్సార్, అనీసిద్దిక్, అజర్, ఖలీద్‌సయీద్, ఖాసీంఖాన్ బియాబాని పాల్గొన్నారు.